## కలగూరగంప

ఎమనగారు దేశాలన్నీ తిరిగి తిరిగి తమమూక చింతపల్లి గ్రామానికి వొచ్చి, ఊరి పొలిమేరల్లో వటవృక్షం నీడలో కూచున్నారు. అలౌకిక పారవశ్యంలో వున్న వేమనను చూసి ఆయనకు బాగా కావలసిన ఆయన వేమనతో "మీరిలా బిచ్చగాడిలా అయిపోయినందుకు మీ వదిన ఏడుస్తోంది. ఆమెకి ఏం చెప్పి ఓదార్చగలను" అన్నాడు.

"అలా సంసారపు లంపటంలో కూరుకుపోయిన ఆమె గురించి నేనేడుస్తున్నానని చెప్పండి" అన్నారు నిర్వికారంగా వేమన.

(మిత్రులు క్యానంభగవాన్‌దాసుగారు వినిపించిన కథ)




వినుతికెక్కిన మహాయోద్ధ జూలియస్ సీజర్ రోమన్ చక్రవర్తి. ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రుడైన ఆయన్ని చంపడానికి విరోధులు పన్నాగాలు పన్నుతున్నారు.

"తమరు శస్త్రాస్త్రాలు అంగరక్షకులు వెంటలేకుండా ఎటూ ఒంటరిగా వెళ్ళకండి" అని శ్రేయోభిలాషులు ఆయనని హెచ్చరించారు.

"ఏ ప్రాణి ఈ సృష్టిలో అమరుడుకాడు. పుట్టిన ప్రాణికి చావు తప్పదు. నేనొక్కసారే చచ్చిపోతాను. చావంటే భయపడేవాళ్ళు క్షణక్షణం మృత్యు వేదనని, పీడని అనుభవిస్తారు" అని శాంతంగా జవాబిచ్చారు సీజర్.

(జనశృతి)


| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

**ఉచితంగా పాల్గొనండి!**

**8.5 లక్షల బహుమతులు గెలుచుకోండి**

| | | |
|---|---|---|
| | | 10 |
| | 9 | |
| 8 | | |

**స్పెషల్ బహుమతులు :** మారుతికారు, హీరోహోండా మోటర్ సైకిల్, చేతక్ స్కూటర్, కలర్ టీ.వి. ఫ్రిడ్జ్, ఎయిర్ కూలర్, వాషింగ్ మెషీన్,

**కన్సొలేషన్ బహుమతులు :** కామెరా, టూ-ఇన్-వన్, ఫ్యాన్, బంగారుగొలుసు, చీరలు, గడియారం.

పైన చూపించిన విధంగా 5 నుండి 13 వరకు గల అంకెలను ఒక్కసారి మాత్రమే ఉపయోగించి తొమ్మిది గళ్ళని నింపాలి. అలా నింపిన అంకెల మొత్తం అడ్డంగానో, నిలువుగానో, కుడినుంచో, ఎడమనుంచో ఎటువైపు కూడిన మొత్తం 27 రావాలి. ఈ మాజిక్ గళ్ళని పూర్తి చేసి పోస్టు కార్డుపైనో, ఇన్‌లాండ్‌లెటర్‌లోనో, తెల్లకాగితంపై వేసి కవరులోనోపెట్టి పది రోజులలోగా అందేలాగ ఈ క్రింది అడ్రస్‌కు పంపించండి. ముందు చేరే 2000 ఎంట్రీలకు ఆటోమేటిక్ కామెరా బహుమతిగా పంపబడుతుంది.

**YUVARAJ BHAWAN (S) P. O : LALBIGHA (GAYA)**